క్లుప్తంగా

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కరాటే మాస్టర్ చెన్నయ్య

షాద్‌నగర్: వనపర్తి జిల్లా కేంద్రంలో విజేత షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో షాద్‌నగర్ విద్యార్థినీలు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీల్లో సత్తా చాటారని కరాటే మాస్టర్ చెన్నయ్య కొనియాడారు. అండర్ 12 కథాస్ విభాగంలో తులసి బంగారు పతకం, మధుప్రియ బ్రాస్ మెడల్ సాధించారు. అండర్ 14 విభాగంలో వైష్ణవి, భూమిక, సమ్రీన్ బేగం, అంకిత, నికిత బంగారు పతకాలను సాధించారు.

హనుమాన్ ఇరుముడి పూజ

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండిలోని హనుమాన్ ఆలయంలో సోమవారం హనుమాన్ ఇరుముడి ధారణ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రత్యేక పూజలు జరిపారు. స్వాములకు స్థానిక నాయకులు రాందాస్‌నాయక్ రూ.10వేలు అందించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబులాల్, బిక్కు, శంకర్, బీచ్యానాయక్, అమ్మనాయక్, రమేశ్ ఉన్నారు.

స్నేహభావంతో మెలగాలి

ఏసీపీ రంగస్వామి



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి

ఆమనగల్లు: ప్రజలతో పోలీసులు స్నేహభావంతో మెలగాలని షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి సూచించారు. ఆమనగల్లు పోలీసు స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించారు. పీఎస్ సిబ్బందితో ఏసీపీ మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో స్నేహభావంతో మెలగాలని.. పూర్తి వివరాలు తెలుసుకుని కేసులు నమోదు చేయాలని.. వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పనితీరు పట్ల ఏసీపీ రంగస్వామి సంతృప్తి వ్యక్తం చేశారు.



కొత్తూరు: చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్



షాబాద్: మరియాపురం ఆరోగ్యమాత చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

హ్యాపీ క్రిస్మస్

క్రిస్మస్ పండుగను సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఏసు క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రాతఃకాల ప్రార్థనలతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఉదయం 4:30 గంటలకు శిలువ ఊరేగింపుతో మొదటి ఆరాధన ప్రారంభమైంది. అందంగా ముస్తాబైన చర్చీల్లో అందరూ కలిసి ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ గ్రామాల్లో ఏసు నామం, కీర్తనలతో మార్మోగాయి.



శంకర్‌పల్లి: గోపులారం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్



కొందుర్గు: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు, నాయకులు



షాబాద్: చర్చిలో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు



పశువుల పాకలో బాలయేసు ప్రతిమ



ఆరోగ్యమాత చర్చిలో మాట్లాడుతున్న పాస్టర్



మెథడిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



సురంగల్‌లో క్రిస్మస్ వేడుకల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు



మొయినాబాద్ రూరల్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ తదితరులు



చేవెళ్ల: దామరగిద్ద చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కేక్ కట్ చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

అనాథ పిల్లలకు స్వెటర్ల పంపిణీ



చిన్నారులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న వినోద్‌కుమార్

చేవెళ్ల: ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత పేదలకు సహాయం చేయాలని ఆర్‌ఎంపీ డాక్టర్ బేగరి వినోద్‌కుమార్ సూచించారు. సోమవారం క్రిస్మస్ సందర్భంగా శంకర్‌పల్లి పరిధిలోని డేస్ప్రింగ్‌హౌస్ అనాథశ్రమంలోని పిల్లలకు చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ స్వెటర్లు పంపిణీ చేశాడు. కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను చిన్నారులతో జరుపుకున్నారు. అనాథాశ్రమం నిర్వహకులు, సిబ్బంది వినోద్‌కుమార్ సేవలను కొనియాడారు. ప్రతి ఏడాది చిన్నారుల మధ్యలో ఈవేడుకలను జరుపుకుంటూన్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో అనాథాశ్రమ నిర్వహకులు పాస్టర్ పురుషోత్తం, మల్లేశ్, ప్రేమ్‌కుమార్, చిన్నారులు తదితరులు ఉన్నారు.

మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



యాదగిరిగుట్టలో మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్ రూరల్: షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్టలో మొక్కులు తీర్చుకున్నారు. షాద్‌నగర్ నుంచి యాదగిరిగుట్ట వరకు కాలినడకన నాలుగు రోజుల క్రితం బయలుదేరారు. సోమవారం గుట్టకు చేరుకున్న నాయకులు లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని, స్వామివారి చల్లని చూపులు ఆయనపై, నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో నాయకులు శేఖర్, సుదర్శన్, కుమ్మరి శ్రీనివాస్, నవీన్, లింగారెడ్డిగూడ అశోక్, అంజియాదవ్, రాజు, జ్ఞానేశ్వర్, నర్సింలు, శివ, శ్రీశైలం, సతీశ్, నరేశ్, శ్రీహరి, రామప్ప, రాములు, అజయ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

చేవెళ్ల: మండలంలోని కుమ్మెర గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. సోమవారం ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, సరిత కుటుంబసభ్యుల సహకారంతో అయ్యప్ప పడిపూజను గురుస్వామి ఉమాశంకర్‌రెడ్డి నిర్వహించారు. మండల వ్యాప్తంగా అయ్య ప్ప మాలధరించిన స్వాములు పెద్ద సంఖ్యలో పా ల్గొన్నారు. అయ్యప్ప భక్తి గీతాలను జంగిరెడ్డి భజన మండలి బృందం ఆలపించింది. స్వాములకు, భక్తులకు ప్రతాప్‌రెడ్డి అన్నదాన నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న నాయకులు, ఏసీపీ, సీఐ

పడిపూజలో చేవెళ్ల మండలంలోని పలు పార్టీల నాయకులు, డీసీసీ మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, పీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, డీసీసీ నాయకుడు ఆగిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, పడాల రాములు, ప్రభాకర్, రాజు, వాజిద్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పాండు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, సీఐ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా మహాపడి పూజ

షాద్‌నగర్: పద్మావతి కన్వెన్షన్ హాల్‌లో గురుస్వామి గిరీషన్ నాయర్ ఆధ్వర్యంలో కొత్త సతీశ్ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో హాల్ మార్మోగింది. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జెడ్పీటీసీ వెంకట రాంరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, అందె మోహన్, అప్పి, కొత్త రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

అన్నదానం

ఎల్ఎస్ కాలనీలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో సోమవారం బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జీనికుంట రాములు, సుధా దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, ప్రభుగౌడ్, శ్రీధర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, స్వామిగౌడ్, నర్సింలు, అంజయ్య, చంద్రశేఖర్, రాఘవేందర్, వెంకట రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శబరిమలయాత్రకు జెడ్పీటీసీ

షాబాద్: ఇరుముడితో శబరిమలయాత్రకు షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పయనమయ్యారు. సోమవారం నగరంలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో పూజలు చేసి.. శబరిమలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల గురుస్వాములు దర్పల్లి రవీందర్‌గౌడ్, సురేశ్‌గౌడ్ తదితరులున్నారు.



ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన అవినాష్‌రెడ్డి, అయ్యప్పస్వాములు



పడి ముట్టిస్తున్న అయ్యప్పస్వామి భక్తులు

మల్లురవికి సత్కారం

ఆమనగల్లు: పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లురవిని ఆమనగల్లు మండల నాయకులు ఘనంగా సత్కరించారు. క్రిస్మస్ సందర్భంగా హైదరాబాద్‌లోని మల్లురవి నివాసంలో సోమవారం ఆయనను ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జంగయ్య ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కాలుష్య పరిశ్రమపై చర్యలు తీసుకోండి

షాద్‌నగర్: కేశంపేట మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామ శివారులో ఉన్న ఓ పరిశ్రమ నుంచి విపరీతమైన కాలుష్యం వెదజల్లుతోందని, పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తూర్పుగడ్డ తండాకు చెందిన శ్రీను, నాను, చందు, రవి కేశంపేట ఎస్ఐ వరప్రసాద్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న దూళితో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

ఆగుతూ 'సాగు'తూ

- ఎకరంలోపు అందిన సాయం
- మిగతావారి ఎదురుచూపులు
- పెట్టుబడికి తప్పని తిప్పలు
- సాగుకోసం అప్పులు చేస్తున్న రైతులు

షాబాద్: యాసంగిలో పంటలు సాగు చేయడానికి రైతుబంధు పెట్టుబడి కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు సాయం అందిస్తున్నా.. ఆ ప్రక్రియ నినాదంగా సాగుతోంది. షాబాద్ మండలంలో ఇప్పటివరకు 6 వేల 214 మంది రైతులకు, రూ.1కోటి 35లక్షలు ఖాతాల్లో జమ చేసినట్లు షాబాద్ మండల వ్యవసాయాధికారి వెంకటేశం తెలిపారు. అరెకరం, ఎకరం లోపు భూమి ఉన్న రైతులకు ఖాతాల్లో మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. యాసంగి సీజన్ ఆరంభమై నెలరోజులు గడుస్తున్నా.. సాయం అందకపోవడంతో పెట్టుబడుల కోసం రుణదాతలను ఆశ్రయిస్తున్నారు.



పాత పద్ధతిలోనే..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగానే ఈ సీజన్‌లో ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే డబ్బులు జమచేసే ప్రక్రియను ఈ నెల 12 నుంచి ప్రారంభించింది. రంగారెడ్డి ట్రెజరీ నుంచి దశలవారీగా డబ్బులను జమ చేస్తామని పేర్కొంది. తొలుత ఎకరం లోపు వారికి, ఆ తర్వాత దశలవారీగా రోజుకు ఎకరం చొప్పున పెంచుతూ రెండు ఎకరాలు, మూడెకరాలు, అంతకుమించి భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

పెట్టుబడికి తిప్పలు

యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటింది. రుణమాఫీ రద్దు కాకపోవడంతో బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో పంట రుణాలు అందక, రైతుబంధు జమ కాకపోవడంతో పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుబంధును వేగవంతం చేయాలని కోరుతున్నారు.

రైతుల్లో ఆందోళన

ఖరీఫ్ సీజన్‌లో కూడా చాలా మందికి రైతుబంధు డబ్బులు జమకాలేదు. సాంకేతిక కారణాలసాకుతో ఆ సీజన్ ముగిసే నాటికి కూడా డబ్బులు రాకపోవడంతో కర్షకులు ఇబ్బందులు పడ్డారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా వారికి సరైన సమాధానం రాలేదు. ప్రస్తుత యాసంగి సీజన్ కూడా డబ్బుల జమ ప్రక్రియ నత్తనడకన సాగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రతి రైతుకు రైతుబంధు



రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్ రైతుబంధు డబ్బులు జమ చేయడాన్ని ప్రారంభించింది. ముందుగా అర ఎకరా, ఎకరం లోపు రైతులకు ఆ తరువాత రెండెకరాలోపు వారికి ఇలా దశలవారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయి. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రతి రైతుకూ రైతుబంధు సాయం అందుతుంది.

-వెంకటేశం, మండల వ్యవసాయాధికారి

చలి వణికిస్తోంది.. పొగమంచు కమ్మేస్తోంది



లైట్లు వెలుగులో వెళ్తున్న వాహనదారులు

- పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వణుకుతున్న పల్లెలు, పట్టణాలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

షాద్‌నగర్: జిల్లాలో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. దీనికి తోడు పల్లెలు, పట్టణాలను మంచు దుప్పటి కప్పేస్తోంది. మంచు తెర అందాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. షాద్‌నగర్‌లో మూడు రోజులుగా పొగ మంచు పడుతుంది. ఉదయం 9 గంటల వరకు మంచుకప్పి ఉండడంతో జనం బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు కూడా ఉదయం 8 గంటలకు వరకు కూడా లైట్లు వేసుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటుగా పంట పొలాలు, చెరువులు, కుంటల చుట్టూ కమ్ముకుంటున్న మంచు తెరలు అందాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

కొత్తూరులో..

కొత్తూరు: కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రెండు రోజులుగా పొగ మంచు కురుస్తోంది. పట్టణంలో సోమవారం ఉదయం 8.30 గంటల వరకు కూడా మంచు పడింది. దట్టమైన మంచు కారణంగా సమీపంలో ఉన్న ఇళ్లు, రోడ్డు కనిపించలేదు. దీంతో జాతీయ రహదారిపై వాహనదారులు లైట్ల వెలుతురులో నెమ్మదిగా రాకపోకలు కొనసాగించారు.

ధైర్యశాలి.. దార్శనికుడు

- చిరస్మరణీయుడు వాజ్‌పేయి
- మాజీ ప్రధానికి ఘన నివాళి

షాద్‌నగర్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య కొనియాడారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో వాజ్‌పేయి 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతే ధ్యేయంగా వాజ్‌పేయి పని చేశారని ప్రశంసించారు. దేశాభివృద్ధి కోసం అనేక రంగాల్లో ఎన్నో సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. ఆయన అడుగు జాడల్లో ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, రుషికేష్, వంశీకృష్ణ, వెంకటేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల: మాజీ ప్రధాని వాజ్‌పేయి ధైర్యశాలి.. దార్శనికుడని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సోమవారం వాజపేయి జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలపార్టీ నాయకులు ప్రవీన్, శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, జయసింహారెడ్డి, అబిలాస్, తదితరులు ఉన్నారు.

మహానేత వాజ్‌పేయి

మొయినాబాద్: దేశంలో సుపరిపాలన అందించిన మహానేత వాజ్‌పేయి అని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా చిలుకూరు రెవెన్యూలోని జేబీఐటీ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, శ్రీరాంనగర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



చేవెళ్లలో..

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

శంకర్‌పల్లి: వాజ్‌పేయి సేవలు మరువలేనివని శంకర్‌పల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్ పేర్కొన్నారు. సోమవారం వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్, నాయకులు నర్సింహారెడ్డి, జైరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివసాయిగౌడ్, శ్రీకాంత్ యాదవ్, చంద్రశేఖర్, శివకుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.